# ప్రేమకథ

## జ్యోతిప్రసాద్



'వమాస్టారూ మీకు ఉత్తరం వుంది ' పోస్ట్‌మాన్ నరసయ్య పిలిచాడు ప్రకాశాన్ని

ఎక్కడినుండా అని అన్యమనస్కంగా ఆలోచిస్తూ కవరు చింపిన ప్రకాశానికి ఈస్ట్‌మన్ కలర్ సినిమాలో టైటిల్స్‌లా కనిపించాయా అక్షరాలు 'ప్రజలూ – సినిమా' శీర్షికపై పత్రికవారు నడిపిన వ్యాసరచ. పోటీలో తన వ్యాసానికి కన్సొలేషన్ బహుమతి వంద రూపాయలు ఫొటోతోపాటు జీవిత వివరాలు పంపమని వ్రాశారు

అంతకుమునుపు తాను పంపిన రెండు మూడు కథలూ, ఐదారు గేయాలూ త్రిప్పి పంపారు మర్యాదగా వివిధ పత్రికలవారు ఇప్పుడు ప్రకాశానికి ఒళ్లంతా ఏమిటో పులకింత మనసంతా యేదో గిలిగింత ఆ దివ్యానుభూతి మనుషు లందరికీ లభించేది కాదు ఒక్క రచయితలకే ఆ లవకాశం అందులోను తన రచన మొదటిసారిగా అచ్చయ్యే తరుణంలో రచయితలు పొందే మధురానుభూతి అభూతపూర్వమైన ఆ ఆనందమూ మామూలు వాళ్లకు అర్థం కావు

"హార్టీ కంగ్రాచ్యులేషన్స్ ప్రకాశం" అని జ్యోత్స్న విరబూసిన గులాబిలా నవ్వుతూ అభినందించి, కాఫీ యిచ్చినప్పుడు ప్రకాశం పొందిన ఆనందాన్ని కొలవడానికి ఈ లోకంలో సాధనం లేదు

"కథలేమైనా వ్రాయరాదా ప్రకాశం" జ్యోత్స్న ముంగురులు సవరించుకుంటూ మంచి పోజుతో అంది

"కొన్ని థీమ్స్ ఉన్నాయి ఇంకా ఎలాబరేట్ చెయ్యలేదు "

"పేమ కథ లేవన్నా ఉన్నాయా ?"

'ప్రేమ కథలు నేను వ్రాయను జ్యోత్స్నా' సమాజంలో ఎటు చూసినా అవినీతి, స్వార్థం, అరాచకం, ఆకలి, కన్నీళ్ళు, నిరుద్యోగం, నిరాశా నిస్పృహలు వేయి నాలుకల పాముల్లా విజృంభిస్తుంటే, పాతబడిన పుచ్చిపోయిన ప్రేమ కథలు వ్రాయడమంటే నా కిష్టంలేదు "

"అయితే పెద్ద ఆశయాలు, ఉత్తమ అభిరుచులే వున్నాయన్నమాట ఈ భవిష్యద్రచయితకు !" ప్రకాశం యిచ్చిన కాఫీ కప్పును అందుకొనేటప్పుడు సున్నితంగా జోత్స్న వ్రేళ్ళు అతన్ని తగిలాయి

"ఇదే పెద్ద ఆశయం అని నేననుకోను జ్యోత్స్నా! సమకాలిక సమాజంలోని సమస్యలను దర్పణంలో ప్రతిబింబంలా తన రచనల్లో ప్రతిఫలింపచేయడం రచయితల కనీస కర్తవ్యం అనే నా అభిప్రాయం " జోత్స్న వేపు ఆత్మీయంగా చూస్తూ అన్నాడు ప్రకాశం

"ఏమో బాబూ! నేను ప్రేమ కథ లంటేనే బాగా యిష్టపడతాను సమాజంలో నమస్యలు కాలాంతరంలో రూపాంతరం పొందుతాయేమో గాని ప్రేమ అజరామరంగా ఉంటుంది ప్రకాశం! నిన్న ఉన్నది నేడు ఉన్నది రేపుకూడా ఉండేది ప్రేమ అసలు ప్రేమ కథ వ్రాయలేని రచయిత రచయితేనా ?" — క్వశ్చన్‌మార్కు ముఖంపెట్టి పంతుమ్మలా నుంచున్న జ్యోత్స్నను కాసేపు కన్నార్పకుండా చూస్తూ వుండిపోయాడు ప్రకాశం పదోతరగతి చదివిన జ్యోత్స్నలో ఎంత తార్కిక శక్తి ఉందనుకున్నాడు ప్రకాశం

*   *   *

రెండు నెలల తరువాత ప్రకాశం వ్రాసిన 'నడుస్తున్న చరిత్ర' అనే కథ ప్రచురితమైంది ఓ మాస ప్రత్రికలో 'సెక్యులర్' సమాజంలో ప్రభుత్వం జరుపుతూన్న తారతమ్యాలూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు పడుతున్న అవస్థలూ చక్కగా నిరూపించాడా కథలో ప్రకాశం ఆ కథను అభినందిస్తూ నలుగైదు లేఖలు కూడా వ్రాశారు పాఠకులు వార పత్రికలో 'వీరరాజు కథ' అని ఒక కథ వ్రాశాడు అందులో సినిమాల్లో చేరాలని యువతీ యువకులు మద్రాసు చేరి పడే యమయాతనలను వ్యంగ్యంగా హాస్యోక్తులతో చక్కగా వ్రాశాడు 'న్యాయం' అనే పేరుతో ఆఫసుల్లో, న్యాయస్థానాల్లో సమాజంలో జరిగే వివిధ అక్రమాలను కళ్లకు కట్టేసట్లు వివరిస్తూ ఓ కథ వ్రాశాడు 'థీమ్' అంటూ దొరికితే దాన్ని కథగా మార్చగల శక్తి, నేర్పు ప్రకాశానికి అలవడ్డాయి

ఇప్పుడు ప్రకాశం కథలూ, గేయాలూ వ్రాసే రచయితల రంగంలో కాస్త చెయ్యితిరిగిన వాడుగా తయారౌతున్నాడు అతని రచనలు ప్రచురింపబడినప్పుడు ఎవరికీ చెప్పడు ఎవరికీ చూపించడు ఎందుకంటే తానుగా 'నేనూ ఒక రచయితను' అని చెప్పుకునేటంత స్థాయి తనకు లేదనే అతని విశ్వాసం కానీ జ్యోత్స్నకు, పత్రికా సంపాదకులు పచురణకు ఆమోదం తెలుపుతూ ఉత్తరం వ్రాసిన దగ్గర నుండీ అన్నీ చెప్తుంటాడు ఆ సంచిక చూపిస్తాడు వాటిని జ్యోత్స్న విమర్శిస్తుంటే ప్రకాశం హృదయం పల్లవిస్తుంది ఆమెచేత అభినందన లందుకొనేటప్పుడు అతని హృదయం ఆట వస్తువు నందుకున్న పిల్లవానిలా పరవశమౌతుంది

ప్రకాశం ప్రేమ కథ వ్రాయలేదు కానీ నిజ జీవితంలో ప్రేమకు దూరంగా ఉండలేకపోయాడు అతని హృదయ క్షేత్రంలో ప్రేమ బీజం అంకురించింది జ్యోత్స్న జ్యోతిలా వుంటుంది ఎర్రగా పండు కోతిలా వుండదు చామనచాయగా, నాజూగ్గా వాడి బాణంలా వుంటుంది నిక్కచ్చిగా మాటాడుతుంది చక్కని విమర్శలు చేస్తుంది జ్యోత్స్నను తన జీవిత భాగస్వామినిగా చేసికోవాలని అతని హృదయ కుహరం ఆరాట పడుతూంది క్రిందటి నెలలో తన గేయం ప్రచురింపబడ్డప్పుడు చూశాడు జ్యోత్స్నను మళ్లీ కలుసుకోలేదు ఇవాళ జ్యోత్స్నకు తన మనోభిప్రాయం నివేదించి, కొద్ది రోజుల్లో రామనాథంగారి పర్మిషన్‌తో తన

దాన్నిగా జ్యోత్స్నను చేసికోవాలనే ఆరాటంతో ఉత్సుకతతో ఈలపాటతో బయలుదేరాడు ప్రకాశం

ప్రకాశాన్ని చూస్తూనే "అభ్యుదయ రచయితలకు సుస్వాగతం!" అంటూ ఆహ్వానించింది జ్యోత్స్న ఆ నిముషంలో సిగ్గుతో ఆనందంతో కుంచించుకుపోయి కుర్చీలో కూలబడ్డాడు ప్రకాశం 'కాఫీ తెస్తాను' అంటూ తూనీగలా లోనికి వెళ్లింది జ్యోత్స్న

"నామీద నీ అభిప్రాయం ఏమిటి జ్యోత్స్నా!" అని అడుగుదామా? అసలెలా ప్రారంభిద్దామా అని పథకంకోసం ఆలోచిస్తూ పరధ్యానంగా వున్న ప్రకాశాన్ని చూస్తూ, "ఏదైనా కథకు ప్లాట్ ఆలోచిస్తున్నావా ప్రకాశం!" అంటూ కాఫీ కప్పుతో గదిలోకి వచ్చింది జ్యోత్స్న ఇవాళ సౌందర్యం అంతా జ్యోత్స్నలోనే కనిపిస్తోంది ప్రకాశానికి "లేదు లేదు" అంటూ తొట్రుపాటు పడుతూ కాఫీ అందుకున్నాడు ప్రకాశం చివరిగుక్క చప్పరిస్తూ కప్పు క్రింద పెట్టిన ప్రకాశానికి, ఆకుపచ్చని అక్షరాలపై తెల్లని తళుకులతో మెరిసిపోతున్న 'వెడ్డింగ్ కార్డ్' అందించింది జ్యోత్స్న

పెండ్లి పిలుపు

వధువు చి సౌ జ్యోత్స్న


వరుడు చి చంద్రకిరణ్ బి కామ్ కు

సమయం 26–10–74 తేదీ ఉదయం 7–40 ని

కళ్యాణ వేదిక రవీంద్ర భవనం తామెల్లరూ విచ్చేసి వధూవరుల నాశీర్వదించ ప్రార్థితులు

ముక్తసరిగా ఉన్న ఆ శుభలేఖ చూసిన ప్రకాశానికి ముచ్చెమటలు పోశాయి స్వేద బిందువులు కణతల మీదికి జారాయి ఆ అక్షరాలు, పచ్చగానూ, తెల్లగానూ, ఎర్రగానూ పంచరంగుల్లో కన్పిస్తున్నాయ్ ప్రకాశానికి మెదడులో సూదులు గుచ్చుతున్నట్లు నరాలకు ఇంజెక్షన్లు చేస్తున్నట్లు ఫీలవుతున్న ప్రకాశాన్ని గమనించని జ్యోత్స్న, సిగ్గుపడుతూ "తప్పక రావాలి ప్రకాశం!" అంటూ తల వంచుకుంది

పరిసరాల్ని గుర్తు తెచ్చుకుంటూ, తన్ను తాను నిగ్రహించుకుంటూ అన్నాడు ప్రకాశం 'తప్పక వస్తాను నీ వన్నట్లు జీవితంలో ప్రేమకు ప్రత్యేకస్థానం వుంది జ్యోత్స్నా! త్వరలో ప్రేమకథ వ్రాస్తాను" అంటూ సమాధానంకోసం నిరీక్షించకుండా చరచరా బయటకి నడిచాడు ప్రకాశం




# పుత్తడి బొమ్మ

సీరియల్

రామవరపు వేణుగోపాలరావు

*(గత సంచిక తరువాయి)*

ఆవిధంగా కనకారావు మీదున్న తన రాజకీయకక్షని సునాయాసంగా తీర్చుకున్నాడు గవరయ్యబుగత

కనకారావు కూడా గవరయ్య బుగతలా మోతుబరి రైతే అతనంత పేరూ, పలుకుబడీ వున్నవాడే రసికతలో, వ్యసనాల్లో ఇద్దరూ సమవుజ్జీలే! ఒకడు రావణాసురుడు ఇంకొకడు కీచకాధముడు అంతే తేడా మరో ఆరు మాసాల్లో రాబోయే ఎన్నికలలో కనకారావుకి చాలా కీలకమైన స్థానం వుంది గవరయ్య బుగత చేసిన కొన్ని అత్యాచారాలు మరీ ప్రముఖంగా బయటపడడంతో, జనం కనకారావు వేపే మొగ్గుతున్నారు ఇదీ పూర్వ కథ !

పోలీసులు వచ్చేరు కేసులు నడిచేయి మధ్యాహ్నం పదకొండు గంటలప్పుడు చుక్కమ్మ తవుడు కోసం కనకారావుగారి రైసు మిల్లులోకి వెళ్లింది అక్కడ కనకారావు ఇద్దరు ముగ్గురు నేస్తాలతో పేకాడుతున్నాడు సిల్కు చీరని ఆశ చూపించి, చుక్కని కనకారావు లొంగదీసేడు ఒంటరి చుక్కమ్మ కనకారావు కామానికీ, అతని నేస్తాల దాహానికీ ఆహుతై, విపరీతమైన రక్తస్రావం వల్ల అక్కడి కక్కడే ప్రాణాలు విడిచింది స్నేహితులందరూ కలిసి దాన్ని రైస్‌మిల్లు కాంపౌండులో ఓ మూల తాత్కాలికంగా దాచేరు అంతలో— అంతవరకూ ఎందుచేతనో, అజ్ఞాతవాసం చేస్తున్న 'ధర్మిగాడు' తన చెల్లెలికి పట్టిన గతి తెలుసుకుని రంగంలోకి దిగాడు గుడిసెకి వెళ్లి గొడ్డలి చేత్తో పట్టుకుని రైసుమిల్లులో ఒంటరిగా వున్న కనకారావుని పగ తీర్చుకుందికి, చంపేసేడు గొడ్డలిని అక్కడే వదిలేసి ఎటో పరారీ అయ్యేడు ఆ మర్నాటికి అపస్మారం నుంచి తేరుకున్న రాములు జరిగిన ఘోరాల్ని విని మళ్లీ కొయ్యబారి అపస్మారంలో పడిపోయేడు ఇది, ఆ తర్వాత ఆ వూరి జనం తెలుసుకున్న కథ!!

## 8

తన మనసులోని మాటని తల్లితో చెప్పడానికి అనువైన సమయంకోసం రవి ఎదురు చూస్తున్నాడు సరస్వతమ్మ ఎప్పుడు చూసినా ఏదో ఒక పనిలో వుంటూంది తీరా, ఎప్పుడైనా పని లేకుండా తీరుబడిగా కూర్చుందనేసరికి, ఎవరో స్నేహితులు వచ్చి, రవి ప్రయత్నాన్ని విఫలం చేసేవారు అలా అతని ప్రయత్నాలు రెండుసార్లు విఫలమయ్యేయి చివరికి శనివారం సాయంకాలం కాని సరస్వతమ్మతో అతను మాట్లాడలేకపోయేడు

శనివారం రాత్రిపూట తల్లీకొడుకు లిద్దరూ భోజనం చెయ్యరు అంచేత ఫలహారం చేసేసి, ఏదో పురాణ గ్రంథాన్ని సరస్వతమ్మ ముందేసుకు కూర్చుంది కళ్లజోడు ముక్కుమీదకి లాక్కుంటూ దీక్షగా చదువుకోసాగింది సాయంకాలం ఎటో ఒకవేపు షికారుగా వెళ్లే రవి ఎక్కడికీ వెళ్లకుండా ఇంట్లోనే వున్నాడు నెమ్మదిగా తల్లికి ఎదురుగా చాపమీద కూర్చున్నాడు తను చెప్పిన పని చెయ్యనందుకూ, పార్వతీశంగారింటికి వెళ్లనందుకూ ఆమెకి కొడుకుమీద కోపంగా వుంది కాని, ఇంతవరకూ దాన్ని బయటపెట్టలేదు ఎదురుగా కూర్చున్న రవిని చూసి సరస్వతమ్మ ప్రశ్నార్థకంగా తలెత్తింది తన భర్తకి ప్రతిరూపంలా వున్న కొడుకుని చూసి, ఏదో భావం ఆమె మనస్సులో తలెత్తగా, ఒక్కసారి ఉలిక్కిపడినట్టయింది

"నీతో ఒక విషయం మాట్లాడాలమ్మా!"

రవి ముఖంలోని గంభీరతా, పట్టుదలా చూసి సరస్వతమ్మ మారు మాట్లాడకుండా, చేతిలోని పుస్తకాన్ని మూసి పక్కనే పెట్టింది కళ్లజోడు తీసేసి కేసులో పెట్టింది చెంగుతో కళ్లు తుడుచుకుంటూ ప్రశ్నార్థకంగా చూస్తూ "ఏమిటది?" అంది

"నేనంటే నీకు ఎంతో ప్రేమ అభిమానం కదమ్మా?"

"అవును"

"నా కోరిక ఒకటి నువ్వు తీర్చాలి"

"నువ్వు కోరిన కోరిక, నేను తీర్చలేనిదైతే, నీమీద నాకు అభిమానంగ్రటా లేనట్టేనా?"

"— అని నే నెలా అంటాను? కాని ఆ కోరిక తీర్చమని నిన్ను అడగడం నీ దృష్టిలో దుస్సాహసం అయినట్టయితే నన్ను క్షమించగలవా?"

"నువ్వేం చేసినా నేను క్షమించగలను నిన్ను చిన్నప్పటి నుంచీ పెంచేను గనక నిన్ను నేను బాగానే